# మల్లెమొగ్గల గొడుగు

## అంటరానోళ్ళ ఆత్మకతలు

# జెండాపై కుక్కల రాజు




ఆయాల సందెకాడ సల్లంగ గాలి గొటతావుంటే ముంగరి యిస్రాయేలు బావ కుంకుడు సెట్టుకింద బండమీన కూసోనున్నడు. అట్ట కూసోకుంటే ఆయనకి పొద్దుపోదు. ఆడ కూసోని కళ్ళు మూసుకుని వచ్చే బస్సు యా వూరిదో తటుక్కున జెప్పేస్తడు. అది మదరాసు బస్సో, కనిగిరి బస్సో, పామూరు ఎక్సుపెస్సో యాదైనా సరే! మబ్బులోకి జూసేది ఎండకి చెయ్యి అడ్డం బెట్టి యే యాలకి ఏ బస్సో టక్కున జెప్పేది.

—ఎండ్లూరి సుధాకర్



13.9.96 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

నేను దగ్గరికి పొయ్యేలేకి "బావా! యెప్పడొచ్చితీవు" అంటా కురుక్షేత్రం పద్దేప్ని రెండుప్వర సుతిలో అందుకు న్నడు. బావ పద్దేలు భోబాడతడులే! సింతామణి, అరిచ్చంద్ర, కురుక్షేత్రం పద్దేలు కుశాల గున్నప్పడు పాడతా వుంటడు. బీమ్‌పలాస్, తోడి, కల్యాణి, మాల్‌కోస్ రాగాలు తియ్యంగ బాడ తడు. కొద్దిగ సుక్కేస్తే సాలు. సుతి వకటీ రెండుకి పెరిగిపోద్ది.

"భో కుశాలగుండవే, జండాపై కపి రాజు పద్దెం అందుకోబావా!"అన్నా

"ఆ కపిరాజు పద్దెం ఎందుగ్గానీ ఎవక టికి మనోల్లలోనే వక కపిరాజుండాడు. ఆ సంగతి జెపతాఇను" అన్నడు.

ఇంగనేం? నాకు కుశాల దన్నుకొచ్చి ఇనసాగిన.

"మన ముత్తాత తరంలో ఒకాయ నకే ఆంజనేయుడికి తోకబుట్టినట్టు పుట్టింది. మహాబలాద్యుడు. ఒకసారి ఆయనొక గ్రేమానికి బొయ్యిండు. కానీ ఆగ్రేమంలో యేమి జరుగుతుండది? మాదిగోల్లని మాలోల్లు కొడతారంట. ఆ వూళ్ళో మాయొక్క సుట్టముంటే ఆ సుట్టం కాడికి బొయ్యి కూసున్నడంట. ఆయన మంచంమీన కూసుంటే ఒక ఎంగటమ్మ వచ్చిందంట. సంసారు లొస్తే మాదిగోల్లు లేసి విలబడాల. ఆడోల్లని లే, మొగోల్లనిలే. పిల్లా జెల్లా అనిలే అందురూ లేసి విలబడాలిసిందే. మనోడు మాత్రం సుట్టగాల్చుకుంటా అట్టనే మంచం మీన కూసున్నడు.

"ఏమిరా? మాదిగోడికి అంత గర్వము?" అన్జేప్పేసి ఆమె అడిగింది.

"లే బావా! విలబడు" అని సుట్టము జెప్పిండు. "ఆమె కేంది లేసేది? ఆడ దానికి? " అన్నడు మనోడు.

ఇంగ అప్పడు ఆయాడ మనిషి ఏమ న్నదంటే సరే! నీ సంగతేందో సూస్తానని జెప్పి ఊల్లేకి పొయ్యింది.

ఆవూళ్లో ఎవ్వరైనా మాదిగోడు అలాంటోడువుంటే వాడి మీదకి వుసి గొలపను బలిజోళ్లు రెండు కుక్కలని సాకతా వుంటరు. ఎవుడైనా ఎదురు మట్లాడినోళ్లు ఆ వూళ్లో వుంటే ఆ కుక్కలతో కరిపియ్యడం, వాళ్లమీద వీళ్లు జగడం జేస్తుండడం జరగతా వుంటది. అంతవరకే గానీ ఇంకె వురూ యేం జెయ్యలేక పోయేవోళ్లు. ఆట్టాంటి వూర్లో "సరే రానీలే" అను కోన్ని యీన దైర్నంగా కూసున్నడు.

అప్పడు ఆసుట్టం యేం జేసిందంటే "యాంది బావా! ఈ రోజుతో నాకొంప యూటెబోయింది. యాంది ఈ విదంగా జేసినవు" అని పాదేయ పడ్డదు.

మనోడు జంకలా! సరే రానీ అని దైర్నంగ విలబడి వున్నడు. ఊర్లో వాళ్లు రెండు కుక్కలనీ తీసకొచ్చి మన వాడి దిక్కు వేలు జూపిచ్చింద్రు. ఆ కుక్కలు రెండూ వీనిపైకి దూకి నయ్యి. ఒక కుక్కని పైనబడనిచ్చి యనక పంచలోనించి బారెడు తాడు బయటికి తీసుకున్నడు. ఆ తాడు కుక్క మెడకి సుట్టిండు గట్టిగా. కుక్క నోరు తెరవంగనే ఆవంతునే దాన్ని సీల్చేసిండు. ఆ రెండో కుక్కని గూడ అట్టనే సీల్చేసి అవతల పారేసిండు. ఈ దెబ్బతో కుక్కలను తోలుకొచ్చిన ఊరి జనాలు బిత్తర బోయ్యింద్రు. ఆడొక పెద్ద తాడిమానుంది. ఆ తాడిమాను దీసుకుని గరగర దిప్పకుంటా ఆ జనా లని వాళ్ల ఇళ్లదాకా తరిమేసిండు. అందరూ లోపలికి బొయ్యి తలుపులు బిగిచ్చుకున్నరు.

మనోడు బొయ్యి తలుపులు తట్టిండు కానీ యెవురూ బయటికి రాలా!

"యెవ్వడైనా సరే! యెవ్వరైనా మా సుట్టంతో జోక్యం బెట్టించుకుంటిరా, మీ తోలు ఒలిసేస్తా! ఇంగెవ్వడూ మా గూడేనికి రాగూడదు. మీరు కుక్కలని వుసిగొలపగూడదు"అని రంకె పెట్టే తలికి ఆవూరి జనాలు శానమంది బయపడి పోయింద్రు.

అప్పడు తిరిగి గూడేనికి వచ్చినంక ఆసుట్టం "బావా! నువ్వు జేసిన మేలు శానాగొప్పది. కుక్కల పీడ వదిలి పొయ్యింది" అని ఒప్పకున్నడు.

అప్పడీయన నవ్వుకోని "ఈ గొప్ప తనం నా తోకది గదూ" అని పంచె లోనుంచి తాడుతీసి సూపిచ్చిండు.

అది జూసి అందరూ నవ్వుకు న్నరు. అప్పట్నుంచీ ఇంగెవరూ మాది గోళ్ల మీదకి కుక్కల్ని వుసిగొలపలా!




జ్యోతిచిత్ర

ఎల్.ఎం.ఎల్ బొనంజా
ప్రారంభమయింది
చూశారా!

బహుమతుల వివరాలు:

బంపర్ ప్రైజ్: ఎల్.ఎం.ఎల్ సుప్రిమో స్కూటర్

ఫస్ట్ ప్రైజ్:
నలుగురికి- గోల్డ్‌డాలర్

సెకండ్ ప్రైజ్:
నలుగురికి- టూ ఇన్‌వన్

థర్డ్ ప్రైజ్:
50 మందికి- రిస్ట్‌వాచ్

స్పెషల్ ప్రైజ్:
700 మందికి- గిఫ్ట్‌చెక్

అద్భుతమైన బహుమతులు
అందుకోవడానికి ఇంకా
ఎందుకు ఆలస్యం?
వెంటనే చూడండి!

జ్యోతిచిత్ర